




20.95 కేజీల గంజాయి స్వాధీనం

-నలుగురు నిందితులు అరెస్ట్



ప్రజాశక్తి -నెల్లూరు :ఒరిస్సా నుంచి గంజాయి అక్రమంగా కొనుక్కొని వచ్చి అమ్ముతున్న నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.మంగళవారం సంతపేట పోలీసులకు పక్కా సమాచారంతో చాకచక్యంగా నిందితులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి 20.95 కేజీల గంజా , నగదు రూ.5600 పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.6,28,500లు ఉంటుంది. నిందితులు షేక్ ముంతాజ్, షేక్ సిరాజ్, షేక్ సుభాని, షేక్ జమీర్ లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరొక నిందితుడు షేక్ పాషాపరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.సంతపేట సిఐ వై.సోమయ్య, ఎస్ఐ జి బాలకృష్ణ, ఎస్ఐ జి శ్రీహరి, హెడ్ కానిస్టేబుల్స్ సుబ్బారావు, ప్రసాద్, కానిస్టేబుల్స్ అల్లాబక్ష, గోపి, కెవి సుదర్శన్ గౌడ్, మహిళా కానిస్టేబుల్స్ పద్మప్రియ, కుమార్‌లను టౌన్ ఇన్ ఛార్జ్ డిఎస్‌పి ఎం.గిరిధర్ రావు అభినందించారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

..పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రతరం
..ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్



నినాదాలు చేస్తున్న నాయకులు, కార్మికులు

ప్రజాశక్తి-నెల్లూరు
నగర పాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, జిల్లా అధికార యంత్రాంగం పరిష్కారం చూపని పక్షంలో తాము చేస్తున్న ఆందోళన కార్యక్రమాన్ని తీవ్రతరం చేస్తామని ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. నగరపాలక సంస్థలో పనిచేయడున్న ఆప్కాస్ ఉద్యోగులు గత 42 రోజుల నుండి విధులు చేస్తూ కార్పొరేషన్ ప్రధాన గేటు వద్ద నిరసన ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని ప్రభుత్వ తీరుకు నిరసనగా మంగళవారం ఉదయం నుండి పారిశుద్ధ్య కార్మికులు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కార్మికులు డ్రైవర్లు విధులు బహిష్కరించారు. నగరంలోని మాగుంట లే అవుట్ అనిల్ గార్డెన్స్ వద్దనున్న పార్కు నుండి భారీ ర్యాలీగా మంత్రి నారాయణ క్యాంపు కార్యాలయం వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసు అధికారులు హుటాహుటిన ఆ ప్రాంతానికి భారీగా చేరుకున్నారు. మున్సిపల్ కార్మికులు మంత్రి క్యాంపు కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళ్లేందుకు మాగుంట లే అవుట్ ప్రాంతంలోని అనీల్ గార్డెన్స్ సమీపంలోని వివేకానంద పార్కు ప్రాంతంలో సిద్ధపడుతున్న సమయంలో రూరల్ డిఎస్‌పి ఘట్టమనేని శ్రీనివాసరావు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. యూనియన్ నాయకులతో చర్చలు నిర్వహించారు. మంత్రి పర్సనల్ సెక్రటరీని ర్యాలీ వద్దకే పిలిపిస్తామని సమస్యలు తెలియజేయమని పోలీస్ అధికారులు యూనియన్ నాయకులను కోరారు. 42 రెండు రోజుల నుంచి డివిజన్లలో కార్మికులు తమ పనిని త్వరగా ముగించుకొని కార్పొరేషన్ కార్యాలయం వద్దకు చేరుకొని శాంతియుతంగా నిరసన చేస్తుంటే స్పందించని అధికారులు నేడు మంత్రి కార్యాలయం వరకు వెళ్లి అక్కడ అర్జీ అందజేసేందుకు సిద్ధపడిన సమయంలో పోలీసు అధికారులు స్పందించడం ఎంత వరకు న్యాయమన్నారు. మంత్రి పర్సనల్ సెక్రటరీ వెంకటేష్ కు వినతిపత్రం అందజేసి కార్మికుల సమస్యల తీవ్రతను తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, సిఐటియు రూరల్ కార్యదర్శి కె.పెంచలనర్సయ్యలు మాట్లాడుతూ గత సమ్మె సందర్భంగా రూరల్ ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కమిషనర్ నందన్ సమ్మె కాలం జీతం చెల్లిస్తామని మీడియా ముఖంగా స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. 60 సంవత్సరాలు నిండాయనే నెపంతో 93 మందిని నిర్దాక్షిణ్యంగా పనిలో నిలిపివేశారన్నారు. చనిపోయిన కార్మికుల వారసులకు ఉద్యోగాలని ఇచ్చే సంప్రదాయాన్ని అకస్మాత్తుగా నిలిపివేశారన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనిది 60 సంవత్సరాలు నిండాయనే నేపంతో నగరంలో కార్మికులను పనిలో నిలిపివేశారన్నారు. సమస్యల పరిష్కారం కోసం గత 42 రోజుల నుండి ఆందోళన చేస్తుంటే కనీసం పిలిచి మాట్లాడే పరిస్థితి కూడా లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టాల్సి వచ్చిందన్నారు. సమస్యల పరిష్కరించకపోతే ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. తక్షణమే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కారం పై స్పష్టత వచ్చేంతవరకు విధుల బహిష్కరణ ఆందోళన కొనసాగుతుందని పోలీస్ అధికారులకు మంత్రి పర్సనల్ సెక్రటరీకు యూనియన్ నాయకులు స్పష్టం చేశారు. చివరగా మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పర్సనల్ సెక్రటరీ వెంకటేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు గతంలో చేసిన 14 రోజుల సమ్మె కాలానికి వేతనాలు చెల్లింపు అవసరమైన చర్యలు తీసుకున్నామని, కమిషనర్ ప్రస్తుతం సెలవులో ఉన్నందున , విధుల్లోకి చేరిన వెంటనే ఈ సమస్య పరిష్కారానికి మంత్రి అవసరమైన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. రాతపూర్వకమైన హామీ ఇవ్వాలని, అప్పటి వరకు తమ నిరసన కార్యక్రమం యథాతథంగా నిర్వహిస్తామన్నారు. అనంతరం మాగుంట లేఅవుట్ నుండి మినీ బైపాస్ వైపు కార్మికులు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు, రూరల్ అధ్యక్షులు సుధాకర్, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బీవీ నరసింహా, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఆర్ఎం సునీల్ కుమార్, నాయకులు సిహెచ్ మనోజ్ కుమార్, దేశమూర్తి,మట్టిపాటి శ్రీనివాసులు,ఎం అశోక్,టి. లోకేష్ కామాక్షమ్మ, వజ్రమ్మ, కొండమ్మ, సుజాతమ్మ, షబ్బీర్, రమేష్, బాలు,జయకుమార్, పందల శ్రీనివాసులు, ఏ.శివ, షఫీ, ముని మోహన్ బాబు పాల్గొన్నారు.



సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు
పేదల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేనప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్య విషయంలో ఎంత మొత్తంలోనైనా నిధులు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతూ ఆరోగ్య శ్రీ పరిధిలోకి రాని చికిత్సలు చేయించుకున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిధులు మంజూరు చేస్తూ వారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, పూరిమెట్ల గురునాథం, చిలకపాటి మధు బాబు, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, ఇతర నేతలు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఆధార్ స్పెషల్ ప్రత్యేక క్యాంపులు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం
మండలంలోని పోకూరు,వలేటివారిపాలెం ప్రయివేట్ పాఠశాలల్లో మంగళవారం నుంచిఈ నెల 18వ తేదీ వరకూ విద్యార్థులకు ఆధార్ స్పెషల్ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసినట్లు ఎం పీడీఓ శంకరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 16 నుండి 17 వరకూ పోకూరు సిద్దార్థ హైస్కూల్లోనూ, 16 నుండి 19 వరకూ వలేటివారిపాలెం శ్రీప్రగతి పబ్లిక్ స్కూల్లోనూ, 18 నుండి 19 వరకూ పోకూరు ఆక్స్ఫర్ట్ హైస్కూల్లోనూ విద్యార్థులకు ఆధార ప్రత్యేక క్యాంపులు జరగనున్నట్లు తెలిపారు.

ప్రణాళిక బద్ధంగా యూరియా పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు:
జిల్లాకు రబీ 2025-26 గాను అన్ని పంటలకు అవసరమైన 94383 మెట్రిక్ టన్నులు యూరియా ఎరువు పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి, పి. సత్య వాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబరు నాటికి 3593 మెట్రిక్ టన్నులు జిల్లాలో ప్రారంభ నిల్వలు అందుబాటులో ఉంచామన్నారు. ఈ నెల చివరి నాటికి జిల్లా రైతాంగానికి 52902 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ఇప్పటికే 48700 మెట్రిక్ టన్నులు యూరియా సరఫరా చేశామన్నారు. ఈ నెల చివరి నాటికి మరో 9000 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు చేరుకుం టుందన్నారు. ఈ నెల 10వ తేది నాటికి జిల్లాలో మొత్తం 35892 మెట్రిక్ టన్నులు యూరియా విక్రయించామన్నారు.ఈ నెల చివరి నాటికి 19000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమన్నారు. ప్రస్తుతం 16612 మెట్రిక్ టన్నులు యూరియా ను కోపరేటివ్ సొసైటీలలో, ఆర్ఎస్కెలలో , మార్క్ ఫేడ్ గోడౌన్లో, రిటైల్ హెూల్సేల్ , కంపెనీ గూడౌన్లలో నిల్వలున్నా యన్నారు. ఎవరైనా డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, ఎంఆర్‌పి ధరలకు మించి విక్రయించినా, లేదా ఎరువులను మళ్లింపునకు పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే వారి లైసెన్సులు రద్దు చేసి, ఎరువుల నియంత్రణ చట్టం - 1985 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లకు హెచ్చరికలు చేశారు.

భూసమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం:
శింగమనేనిపల్లె రెవెన్యూ గ్రామంలో నెల రోజుల లోపు భూ సమస్యలను పరిష్కరించాలని కందుకూరు సబ్ కలెక్టర్ -దామెర హిమవంశీ తెలిపారు. మండలంలోని శింగమనేనిపల్లెలో ఒక నెల ఒక గ్రామం 4 సందర్శనలు భూ సమస్యలకు శాశ్వత పరిష్కారంపై గ్రామా సభ మం గళవారం జరిగింది. ఆ గ్రామ సభలో సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ శి గమనేనిపల్లి గ్రామంలో నెల రోజుల్లో శాశ్వత భూసమస్యలు లేకుండా పరిష్కరం చాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. అలా చేస్తే రెవెన్యూ భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కావ ఎవుతు తాయని తెలిపారు. గ్రామ సభకు రైతుల నుంచి 13 వచ్చినట్లు తెలిపారు. జీరో ఖాతా, నోషనల్ ఖాతా, మ్యూటేషన్, పొలం విస్తీర్ణంలో వ్యత్యాసాలు తదితర సమస్యలపై అర్జీలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ నయీంఅహమ్మద్, ఎంపీడీఓ శంకరరావు, మండల రెవెన్యూ ఆఫీసర్ ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్ హిమ వంశీ

రక్తదానం గొప్పది

ప్రజాశక్తి-కందుకూరు:తిరుపతిలోని కిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఒక పేషెంట్ కి అత్యవసరంగా రక్తం అవసరం అని విషయం తెలుసుకున్న బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యుడు కందుకూరు పట్టణం శ్రీరాంనగర్ కాలనీకి చెందిన గెంటెనపల్లి ప్రసాద్ వెంటనే స్పందించి తన ఏబి పాజిటివ్ రక్తమును దానం చేశారు. రక్తదానం చేసిన గెంటెనపల్లి ప్రసాద్ కి పేషెంట్ తరపు బంధువులు కతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కందుకూర్ రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చెన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ గెంటెనపల్లి ప్రసాద్ కందుకూరులో ఎక్కడ బ్లడ్ డొనేషన్ క్యాంపులు జరిగినా తాను పాల్గొనడమే కాకుండా తన కూతురు కొడుకుని కూడా సదరు క్యాంపులకు తీసుకొని వచ్చి అక్కడ అన్ని పనులు చూసుకుంటూ తన పిల్లలు అయిన తన తర్వాత జనరేషన్ కి కూడా రక్తదానంపై అవగాహన,ఆసక్తి కల్పిస్తున్నారనీ తెలిపారు.



పశువులకు పరీక్షలు చేయాలి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: పశువులకు గర్భకోశ, దీర్ఘకాలిక వ్యాధులకు పరీక్షలు చేయించాలని వలేటివారిపాలెం సహాయ సంచాలకులు డాక్టర్ చెన్నకేశవులు తెలిపారు. మండలంలోని అంకభూపాలపురంలో పశు ఆరోగ్య శిబిరం -రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ రాష్ట్రీయ గోకుల్ మిషన్ వారి ఆర్థిక సహాయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరంను ఏడి చెన్నకేశవులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చెన్నకేశవులు మాట్లాడుతూ లింగనిర్ధారిత వీర్యాన్ని వాడడం వలన 90 శాతం ఆడదూడలు పుడతాయని తెలిపారు. అనంతరం పశుపోషకులకు ఖనిజ లవణాల మిశ్రమంను, లివర్ టానిక్కు అందజేశారు. కార్యక్రమలో మండల పశువైద్యులు డాక్టర్ సుదర్శ సుదాకర్, టీడీపీ నాయకులు ప్రగడ మోహన్ కుమార్, పంది లక్ష్మీనారాయణ, బక్కమంతుల మాల్యాద్రి, పశువైద్య సిబ్బంది కిరణ్ శ్రావణ్, తరుణ్, ప్రవీణ్, శరత్ రైతులు పాల్గొన్నారు.

ముగిసిన ఉపాధ్యాయుల ఆటల పోటీలు

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణంలోని టిఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల క్రీడా మైదానంలో గత రెండు రోజులుగా జరుగుతున్న డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలు మంగళవారంతో ముగిశాయి. ఉపాధ్యాయుల మధ్య జరిగిన రసవత్తరంగా సాగిన క్రికెట్ పోటీలలో ఉలవపాడు జట్టు విజేతగా నిలవగా, కందుకూరు రన్నర్స్ గా నిలిచింది. అదేవిధంగా మహిళా ఉపాధ్యాయినీలకు నిర్వహించిన త్రో బాల్ పోటీలలో లింగసముద్రం మండలం జట్టు విన్నర్స్ గానూ, ఉలవపాడు జట్టు రన్నర్స్ గానూ రాణించారు. ఈ పోటీలలో గెలుపొందిన జట్లు త్వరలో నెల్లూరులో జరిగే జిల్లా స్థాయి ఆటల పోటీలలో పాల్గొంటారని అధికారులు తెలిపారు.ఉపాధ్యాయులంతా కలిసి మెలిసి తరచుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు.

27న పిఎంపి 63వ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు:ఈనెల 27న పిఎంపి 63వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని నారాయణ మెడికల్ గ్రూప్స్ ఏజీఎం చౌకచర్ల భాస్కర్ రెడ్డి అన్నారు. సమాజంలోని బడుగు, బలహీన వర్గాలు, పేద ,మధ్యతరగతి ప్రజలకు గ్రామాలు, పట్టణాలు, మారుమూల ప్రాంతాల్లో సేవలందిస్తున్న పీఎంపీల పండుగ రోజే పీఎంపీ దినోత్సవమని పేర్కొన్నారు. మంగళవారం పొగతోటలోని నారాయణ స్పెషాలిటీ హాస్పిటల్ ఏజీఎం ఛాంబర్‌లో పీఎంపీ డే కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ నెల 27వ తేదీ శనివారం నగర ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలోని డాక్టర్ ఏనుగు సుందర రామిరెడ్డి మెమోరియల్ రోటరీ క్లబ్ ఆడిటోరియంలో జరగనున్న వేడుక విజయవంతం కావాలని పిలుపునిచ్చారు. 2026లో అవయవదానం పై పట్టణాలు, గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా చేసుకున్నారన్నారు. జిల్లా పీఎంపీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ వేడుకలో డిఎంహెచ్ఓ డాక్టర్ ఎ.సుజాత దీపప్రజ్వలన చేస్తారని, ముఖ్య అతిథిగా నగర కమిషనర్ వై.ఓ. నందన్, విశిష్ట అతిథులుగా విక్రమ సింహపురి యూనివర్సిటీ ఉపకులపతి అల్లం శ్రీనివాసరావు, డిఎల్ఓ, ఏడిఎంహెచ్ఓ డాక్టర్ షేక్ ఖాదర్ వలీ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యం.కనకాద్రి, ఆత్మీయ అతిథిగా నారాయణ హాస్పిటల్ ఏజీఎం చౌకచర్ల భాస్కర్ రెడ్డి పాల్గొంటారన్నారు.

డాక్టరు రాజేష్‌కు అరుదైన గుర్తింపు

ప్రజాశక్తి-నెల్లూరు:
జిల్లాకు చెందిన ఇఎన్‌టి వైద్యులు డాక్టరు రాజేష్‌కు ఇటీవల బ్రిటన్ దేశంలోని ప్రఖ్యాతగాంచిన రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ ఇంగ్లాండ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షల్లో అత్యంత ప్రతిభను కనపరచి ఇఎన్‌టి విభాగంలో ఉత్తీర్ణత సాధించి ఎఫ్ఆర్‌సిఎస్ (ఫెల్లో రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్) గా గుర్తింపు పొందారు. 2021లో ఉన్నత విద్యనభ్యసించేందుకు బ్రిటన్‌కు వెళ్లిన ఆయన ప్రస్తుతం ఎన్‌హెచ్ఎస్‌లో ని ప్రముఖ వైద్యశాలలో ఇఎన్‌టి విభాగంలో వైద్యనిపుణులుగా సేవలందిస్తున్నారు.

సద్విమర్శలను కచ్చితంగా స్వీకరిస్తాం

ప్రజాశక్తి-కందుకూరు: వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మొదటిసారి దళిత మహిళకు అవకాశం కల్పించామని, త్వరలోనే అధికారిక ప్రకటన వస్తుందని కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు వెల్లడించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినప్పటికీ వెనక్కి తగ్గకుండా, ఎఎంసి చైర్మన్ పదవిని దళిత మహిళకు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. రాజకీయంగా ఎదగాలన్న బలమైన కోరిక తనదని, కూటమి ప్రభుత్వానికి వారి పట్ల చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు.



రోడ్ల రిపేర్లకు రూ.11.5 కోట్లు


కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2 వేల కోట్ల పై చిలుకు నిధులతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లను బాగుచేసే యజ్ఞం జరుగుతోందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు సీసీ రోడ్ల కోసం రూ.40 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు.రోడ్ల రిపేర్లకు రూ.115కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరి మెట్ల గురునాథం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్ పాల్గొన్నారు.

తిరుపతి వద్దు నెల్లూరు ముద్దు

ప్రజాశక్తి-సైదాపురం: మండలాన్ని తిరుపతి జిల్లాలో విలీనం చేయొద్దని యథాతథంగా నెల్లూరు జిల్లాలోనే ఉంచాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో మండల ప్రజలు దీక్ష శిబిరం నుండి బయలుదేరి పెద్ద ఎత్తున తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని తహశీల్దార్ సుభద్రకు వినతి పత్రం అందజేశారు అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. తిరుపతి వద్దు నెల్లూరు ముద్దు, సేవ్ సైదాపురం అంటూ పెద్ద ఎత్తున దద్దరిల్లేలా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ సైదాపురం నుంచి తిరుపతికి దూరం 140 కిలో మీటర్లు నెల్లూరుకు 60 కిలోమీటర్ల దూరం ఉందన్నారు. తిరుపతి జిల్లాలో కలపడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడతామన్నారు.సైదాపురం మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలన్నది మండల ప్రజల ఏకాభిప్రాయమన్నారు. ప్రభుత్వ నిర్ణయం మార్చుకునేంత వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ డిపి పొలయ్య, కో కన్వీనర్‌లు నక్కిన బోయిన గంగాధర్, ఎస్.కె షఫీ, ఉపాధ్యాయ సంఘాలు, జేఏసీ సభ్యులు మస్తాన్, వెంకటేశ్వరరావు, చంగల్ రావ్, క్రిష్టయ్య, సుబ్రహ్మణ్యం, ఏడుకొండలు, పెంచలయ్య, రత్నం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైంది. ఈ ఘటనతో నిరుపేద కుటుంబం కట్టుబట్టలతో వీధిన పడింది. బాధితుల సమాచారం మేరకు.. మండలంలోని కోడూరు పంచాయతీ పాతపాళెం గ్రామానికి చెందిన శారదమ్మ పూరిల్లు మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. అదృష్ట వశాత్తు ఎ టువంటి ప్రాణనష్టం వాటిల్లక పోయినా ఈ ప్రమాదంలో సుమారు రూ.2.5 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితురాలు శారద వాపోయారు. సమాచారం అందగా నే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసింది. రోజువారీ కూల పనితో జీ వనం సాగించే శారద పేదరికంతో బాధపడుతుండగా, ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన అల్లుడు ఇంటికే పరిమితమయ్యాడు. ఈ దుర్ఘటనతో తలదాచుకునే గూడు కూడా లేకుండా ఆ కుటుంబం వీధిన పడడం అత్యంత విచారకరం. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి శారదమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.



ఇంట్లోని వస్తువులన్నీ కాలిన దృశ్యం

క్రికెట్ టోర్నమెంటు పోటీలు

ప్రజాశక్తి-ఉలవపాడు
కందుకూరు డివిజనల్ లెవెల్ , కందుకూరులో మంగళ వారం టి ఆర్ ఆర్ కళాశాల గ్రౌండ్ లో జరిగిన ఉపాధ్యాయుల డివిజనల్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్లో ఉలవపాడు మండల టీం ఫైనల్లో కందుకూరు టీమును ఓడించి డివిజనల్ విజేతగా నిలిచారని పిడిఒ శ్రీనివాసరావు తెలిపారు. ఉలవపాడు టీం బౌలింగ్ బ్యాటింగ్ ఫీలింగ్ అన్ని రంగాలలో ప్రతిభను చాటి కప్పును గెలిచారని తెలిపారు. ఉలవపాడు టీం లీగ్ దశలో వలేటివారి పాలెం టీం పై సెమీ ఫైనల్ లో లింగసముద్రం ఘన విజయం సాధించి ఫైనల్ లో కందుకూరు టీం ను ఖంగు తినిపించిది . ఈ సందర్భంగా కప్పు గెలిచి డిప్యూటీ డిఇఒ వి. నరసింగరావు విజేతలకు కప్పు అందజేశారు. ఈసందర్భంగా కందుకూరి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఉలవపాడు టీం సభ్యులకు అభినందించారు.



విజేతలు ఎంపిక

ప్రజాశక్తి-గుడ్లూరు: జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ మంగళవారం నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాలల నుంచి పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు 35 విభాగాలకు చెందిన సైన్స్ మోడల్ పరికరాలు ప్రదర్శించారు. నిబంధన ప్రకారం వ్యక్తిగత విద్యార్థి చిన్న లాటరీ హైస్కూల్లో చదువుతున్న ఎం. శ్రీహరి ఎర్త్ కేక్ డిటెక్టర్ తయారుచేసిన మోడలు ప్రథమ స్థానంలో ఎంపికయ్యారు. కేజీబీవీ విద్యార్థులు సిహెచ్ శాలిని, టి. భవిత, కే.మధులత తయారు చేసిన నీటి శుద్ధి యంత్ర పరికరం ద్వితీయ స్థానంలో ఎంపిక చేశారు. మూడు విభాగంలో ఉపాధ్యా యులు సమిష్టిగా గ్రూపుగా తయారుచేసిన డిఎస్ఏ మోడల్ ఎంపిక చేసి జిల్లా కేంద్రానికి పంపించడం జరిగింది గుడ్లూరు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ఎంపీడీఓ వై వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఎంఇఒలు గోవర్ధన్ హరి రామ్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్ఇఐఎల్ ఎనర్జీకి ప్రతిష్టాత్మక అవార్డు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :భారతదేశంలోని అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థలలో ఒకటైన మండలంలోని మండపం పంచాయతీలోని ఎస్.ఇ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఎనర్జీ సెక్యూరిటీకి ప్రతిష్టాత్మక అవార్డు లభిం చింది. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఫైర్ అండ్ సెక్యూరిటీ ఎక్స్‌పో, కాన్ఫరెన్స్ అండ్ అవార్డ్స్ కార్యక్రమంలో 'స్మార్ట్, అత్యాధునిక భద్రతా సాంకేతికతల అమలులో ఎక్సలెన్స్ అ వార్డు' ను అందుకున్నట్లు సంస్థ యాజ మాన్యం మంగళ వారం ప్రకటించింది. ప్లాంట్ భద్రతను నిర్ధారించేందుకు అత్యాధునిక భద్రతా సాంకేతికతలను అమలు చేసినందుకు గాను ఈ అవార్డు గుర్తింపుగా నిలిచింది. ఈ సందర్భంగా ఎస్.ఇ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సిఇఒ జన్మేజయ మహాపాత్ర మాట్లాడుతూ కంపెనీ, ఉద్యో గులు, సిబ్బంది సహ అందరి భద్రత కోసం నూతన తరం సాంకేతికతలను వినియోగించడంలో తమ కంపెనీ బృందం చూపిన అంకితభావానికి ఈ అవార్డు నిదర్శ నం" అని అన్నారు.

ఆటల పోటీలు

ప్రజాశక్తి-కందుకూరు
కందుకూరులోని టిఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్స్ లో డివిజన్ స్థాయి ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆటల పోటీలు జరుగుతుండగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం అక్కడికి వెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు. పోటీలను వీక్షించడమే కాకుండా, కాసేపు బ్యాట్ పట్టి సరదాగా క్రికెట్ ఆడారు. అంతకుముందు ఉపాధ్యాయులందరినీ పేరు పేరునా పలకరిస్తూ ఆత్మీయంగా మాట్లాడారు. పిల్లలకు పాఠాలు చెబుతూ, నిత్యం బిజీగా ఉండే ఉపాధ్యాయులు మానసిక ఉల్లాసం కోసం అప్పుడప్పుడు ఆటల పోటీలు జరుపుకోవడం సంతోషమన్నారు. ఉపాధ్యాయులంతా కలిసి మెలిసి తరచుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఇఒ పి.పి నరసింహారావు, ఎంఇఒ లు కే.సుబ్బారెడ్డి, ఎమ్.ఎన్.కే శర్మ, పి.వి రమణయ్య, రత్నం, మల్లికార్జున, మాల్యాద్రి శివకుమార్, విశ్రాంతి వ్యాయామధికారి టి.సుబ్బారావు, కందుకూరు బాయ్స్ హై స్కూల్ వ్యాయామ అధికారి సుబ్రమణ్యం ఇతర వ్యాయామ అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజలకు ధన్యవాదాలు:వైసిపి

ప్రజాశక్తి నెల్లూరు అర్బన్:
కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో భాగంగా సోమవారం నిర్వహించిన ర్యాలీని విజయవంతం చేసిన జిల్లా ప్రజలకు మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటు ఇతరులకు వ్యతిరేకంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా కోటి సంతకాల కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి ఒక ఉద్యమంలో చేపట్టిందని అందులో భాగంగా నెల్లూరు జిల్లాలో ఏడు లక్షల సంతకాలను సేకరించాలని టార్గెట్గా చేసుకొని దానిని విజయవంతంగా పూర్తి చేశామన్నారు. సంతకాల పత్రాలను గుంటూరు జిల్లాలోని తాడేపల్లి ప్యాలెస్ కు తరలించే కార్యక్రమాన్ని సోమవారం ఎంతో హట్టహాసంగా స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నుండి విఆర్సి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద రాలిని నిర్వహించిన సంగతి తెలిసిందే. ల సమావేశంలో మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపే తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల ప్రయోజనం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి జిల్లాలో ఒక ప్రభుత్వ మెడికల్ కళాశాల తో పాటు ప్రభుత్వ వైద్య శాలను ఏర్పాటు చేసి పేద ప్రజలకు ఉచితంగా విద్య వైద్యం అందించాలనే స్వదుర్దేశంతో చేపట్టిన మెడికల్ కళాశాలలను చంద్రబాబు స్వార్థ ప్రయోజనాల కోసం ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రజల ను ద్రోహం చేస్తున్నారని ఆయన మండి పడ్డారు. నిన్నటి ర్యాలీ చంద్రబాబుకు ఒక చంప పెట్టు లాంటిదన్నారు. ఎమ్మెల్సీ వైఎస్ఆర్సిపి సిటీ ఇన్‌ఛార్జి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఓటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి వారు ఏ కార్యక్రమం చేసిన ప్రజల మద్దతు లేదని వైఎస్ఆర్సిపి చేపట్టే ప్రతి కార్యక్రమానికి ప్రజల నుండి



మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి

సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కందుకూరు: సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు ఆల్ ఇండియా మహాసభల వాల్‌పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. సిఐటియు కందుకూరు పట్టణ అధ్యక్షుడు జి రమేష్ మాట్లాడుతూ ఉద్యోగ కార్మిక సంఘ నాయకులు డిసెంబర్ 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు ఉద్యోగ కార్మిక సమస్యలపై మహాసభలో చర్చించి కార్యక్రమాలను రూపొందిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా జనవరి 4వ తారీఖున విశాఖపట్నంలో ఉద్యోగ కార్మికుల ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి ఎస్‌కె సల్మా, ఎస్‌డబ్ల్యుఎఫ్ డిపో కార్యదర్శి డి రమణయ్య ,భవన నిర్మాణ సంఘం కార్యదర్శి టి ఆదాం,ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎం మహేష్ ,సిఐటియు సహాయ కార్యదర్శి ఎస్ఏ గౌస్, పట్టణ నాయకులు డిఎం రాయుడు పాల్గొన్నారు.




కందుకూరులో

ప్రజాశక్తి-నెల్లూరు :సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుంచి జనవరి 4 తేదీ వరకు నిర్వహించనున్న నేపథ్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రూరల్ నియోజకవర్గం 25వ డివిజన్ పరిధిలోని బుజబుజనెల్లూరు ప్రాంతంలో సిఐటియు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం భగత్ సింగ్ కాలనీ మూడు బొమ్మలు సెంటర్‌లో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు రూరల్ ఉపాధ్యక్షులు కొండా ప్రసాద్ మాట్లాడుతూ విశాఖపట్నంలో జరిగే ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కె.కృష్ణమూర్తి, సోమవరపు వెంకయ్య, అచ్చి తిరుపాల్, కొండా రవి, యామాల బ్రహ్మయ్య, ఎస్.కె అప్రోచ్, కే మోహన్ పాల్గొన్నారు.



నెల్లూరులో

ప్రజాశక్తి- ఉలవపాడు:పట్టణంలో మంగళవారం గోడ పత్రిక ను సిఐటి సిఐటియు నాయకులు ఆవిష్కరించారు.కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా నాయకులు జీవీబీ కుమార్ మాట్లాడుతూ 1970లో సిఐటియు ఏర్పడి ఇప్పటికీ 55 ఏళ్లు గడిచాయని పేర్కొన్నారు. జనవరి 4న విశాఖలో జరిగే బహిరంగ సభకు కార్మికుల అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరించిన వారిలో సిఐటి యు ఉలవపాడు, వలేటివారిపాలెం మండల నాయకులువీసం. విజయ్,సి .హెచ్.ఇందిరావతి, సాదు చెన్నకేశవులు,ఎస్. డి.గౌస్ బాషా,ఏ.పి అంగన్వాడి యూనియన్ నాయకులుకే. తిరుపతమ్మ,ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు టి.సుజాత, పాల్గొన్నారు.



ఉలవపాడులో

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



'ఉపాధి'బకాయిలు విడుదల చేయాలని ధర్నా






... మార్చడం దుర్మార్గమన్నారు. దీని వల్ల కూలీలు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఉపాధి హామీ చట్టంలో ఉండే ప్రాణంతీసే విధంగా ప్రస్తుతం కేంద్రంలో ఉండే మోడీ ప్రభుత్వం చేస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టాని మార్చకుండా ఉన్నదానినే కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘంగా డిమాండ్ ... కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా, పార్టీ మండల కమిటీ సభ్యులు వేము పెంచలయ్య, ఉప్పలపాడు మస్తాన్, వ్యకాసం నాయకులు మస్తాన్ బాషా, ఖాసీం, సుకూర్, కాలేషా, వంశీ, హబీబ్, కౌసర్, రేష్మ, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

... అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కోవూరు మండల కమిటీ సభ్యులు పాల్గొని, ఉపాధి హామీ కార్మికులకు తక్షణ న్యాయం చేయాలని కోరారు.

వృద్ధురాలికి అండగా ఆర్‌డిఓ




వృద్ధురాలికి ఆస్తిపత్రం అందజేస్తున్న ఆర్‌డిఓ

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-విడవలూరు మండల పరిధిలోని వారిని గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమిని హైకోర్టు ఆదేశాలను సైతం లెక్కచేయకుండా యథేచ్ఛగా భూములను ఆక్రమించి పంటలు వేసుకుంటున్నారని రెవెన్యూ అధికారులు తెలిపారు. మంగళవారం రెవెన్యూ అధికారులు ... హద్దులు ఏర్పాటు చేశారు. తహశీల్దార్ చంద్రశేఖర్ చాకచక్యంగా రైతులతో మాట్లాడి ప్రభుత్వ భూములను ఆక్రమించకూడదని ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'పల్స్ పోలియో'పై శిక్షణ



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని మహిమలూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 21, 22, 23 తేదీలలో పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మహిమలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దేవానంద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, ఎంపిడిఒ రఫీఖాన్, ఎంఇఒలు అనంతలక్ష్మి, చలపతిరావు డాక్టర్ స్వప్నరెడ్డిలు పాల్గొన్నారు. మంగళవారం పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమంపై డాక్టర్ స్వప్నారెడ్డి శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, టీచర్స్, అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, సూపెర్వైజర్ షేక్.సైదా, హెల్త్ అసిస్టెంట్ ఆనంద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : 21, 22, 23 తేదీలలో జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ డిఎండిహెచ్ఒ ఒ.బిజిరిత తెలిపారు. 0.5 సంవత్సరాల్లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని పై కార్యక్రమానికి అంగన్‌వాడీలు, ఆశా సిబ్బంది, వైద్య సిబ్బంది అందరూ విజయవంతం చేయాలని తెలిపారు. డాక్టర్ బి.గీతారెడ్డి, డాక్టర్ ఆకాష్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయంలో ఎస్ఇ సందర్శన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : డివిజన్ పరిధిలోని పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయిలను వెంటనే వసూలు చేయాలని జిల్లా విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ రాఘవేంద్రన్ అన్నారు. మంగళవారం ఆత్మకూరులో విద్యుత్ డివిజనల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎడిఇ, డిఇ, ఎఇలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఇ రాఘవేంద్రన్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని విద్యుత్ బకాయిలను సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకొని వీటిని వెంటనే వసూలు చేయాలని ఆదేశించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.చిన్నస్వామి నాయక్, ఎడిఇ, డిఇ, ఎఇలున్నారు.

నేడు గ్రామసభలు

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని ఉదయగిరి పట్టణం, శకునాలపల్లి పంచాయతీలలో బుధవారం స్వామిత్వ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి షేక్.కరిముల్లా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని ప్రజలు తప్పనిసరిగా గ్రామసభలో పాల్గొని ఉపయోగాలు తెలుసుకోవాలని కోరారు. ఉదయం ఉదయగిరి సచివాలయం పరిధిలో సమావేశం జరుగుతుందని మధ్యాహ్నం శకునాలపల్లి సచివాలయం పరిధిలో ఈ సమావేశాలు జరుగుతాయన్నారు. ముఖ్యంగా గ్రామ ప్రజలు ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

రక్తహీనతపై అవగాహన

ప్రజాశక్తి-కావలి : ఎపి గిరిజన గురుకుల బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు ఊబకాయం రక్తహీనతలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ బివి సుభాషిణి మాట్లాడుతూ చిన్న వయస్సులో 18 సంవత్సరాలలోపు వివాహం చేసుకోవడం వల్ల వారికి శారీరక మానసిక స్థితి పూర్తిస్థాయిలో పరిపక్వత ఉండదన్నారు. అందువల్ల కలిగే ఇబ్బందులను గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ సుజాత అధ్యక్షత వహించారు.

నాగరాజుపాడులో రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని నాగరాజుపాడు గ్రామంలో ఒక నెల ఒక గ్రామం నాలుగు పర్యటనలు కార్యక్రమాన్ని ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ అనిల్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తుల రెవెన్యూ సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు పాల్గొని రైతులు ఎదుర్కొంటున్న భూసంబంధిత సమస్యలను పరిశీలించాలని అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ సాయి, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జున, సచివాలయ సర్వేయర్ వినయ్, ఫయాజ్, విఆర్ఎలు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన మండలస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీల్లో మహిమలూరు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మండలస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీల్లో గ్రూస్థాయి విభాగంలో పాఠశాలకు చెందిన విద్యార్థులు మొదటి స్థానంలో, ఇండివిడ్యూవల్ విభాగంలో రెండో స్థానాన్ని సాధించారు. మొదటి బహుమతి సాధించిన పల్లపోతు కోవిద్, షేక్ సుహేల్, ద్వితీయ బహుమతి సాధించిన పల్లపోతుల పినాక్ సాయి, తరుణలను సైన్సు ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు సోమవరపు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. గ్రూప్ విభాగంలో మండల స్థాయిలో మొదటి స్థానం సాధించిన ఎగ్జిబిట్ ఈ నెల 20వ తేదీ జిల్లాస్థాయిలో జరిగే సైన్స్ ఫెయిర్ లో మండలం తరుపున పోటీల్లో ప్రదర్శిస్తారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమవరపు భాస్కర్ రెడ్డి తెలిపారు.

'డ్రగ్స్ వద్దు - జీవితమే ముద్దు'

ప్రజాశక్తి-కావలి : కావలి మండలం సర్వాయపాలెం జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు తోట.వెంకటేశ్వర్లు అధ్యక్షతన కావలి రూరల్ మండల సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఎస్.ఐ.) ఎస్.తిరుమలరెడ్డి 'డ్రగ్స్ రహితసమాజం' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్వాయపాలెం జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు : జవహర్ నవోదయ విద్యాలయంలో ఎస్ఐ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రత డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన వీడియోలు, సైబర్ క్రైమ్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లను ప్రదర్శించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నవోదయ బోధనా సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

తడిచెత్తతో సేంద్రియ ఎరువు తయారీ

ప్రజాశక్తి-కావలి : కావలి పురపాలక సంఘ పరిధిలో రైతుబజారు మార్కెట్‌లో మంగళవారం కావలి పురపాలక సంఘం ఇంటింటి నుండి సేకరించిన తడిచెత్తను విండ్రో విధానం ద్వారా సేంద్రీయ ఎరువులు తయారుచేయడం జరుగుతుందని తయారు చేసిన సేంద్రీయ ఎరువును కావలి పురపాలక సంఘ కమిషనరు జి.శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. సదరు కార్యక్రమంలో కావలి 1వ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఎం.డి. ఫిరోజ్ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగినది. శానిటరీ ఇన్‌స్పెక్టరు ఎం.డి.బషీర్, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

100రోజుల పరీక్షల మూల్యాంకనం పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎస్ఎస్‌సి100 రోజుల కార్యక్రమ అమలు పరీక్ష మూల్యాంక పరిశీలన మండల విద్యాశాఖాధికారి టి.వెంకటేశ్వర్లు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వెంకట్రావుపల్లిలో ఉన్నత పాఠశాలలో అమలవుతున్న 100 రోజులుగా కార్యాచరణ ప్రణాళిక అమలుతీరును, సాయంత్రం 4 నుంచి 5 వరకు జరిగే పరీక్షా విధానాన్ని, మూల్యాంకనాన్ని పాఠశాల పరిశీలకులతో సాయంత్రం జరిగే ఫిజికల్ సైన్స్ పరీక్షను పరిశీలించారు. కార్యక్రమంలో పిఎస్ ఉపాధ్యాయులు కరీముల్లా హుస్సేన్, స్టాఫ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే దిశగా గ్రామసభలు

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని దండిగుంట గ్రామ పంచాయతీలో రెవెన్యూ ఇతర సమస్యలు శాశ్వత పరిష్కారం కోసం మంగళవారం మండల స్థాయి అధికారులు గ్రామ సమస్యలు పరిష్కార వేదిక నిర్వహించారు. గ్రామస్తులు వారి సమస్యలను అర్జీ రూపంలో తహశీల్దార్ చంద్రశేఖర్‌కు ఇచ్చారు. ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. ఒక గ్రామ పంచాయతీని నాలుగు పర్యాయాలు పర్యటించి వారి సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలియజేశారు.

ఘాట్ రోడ్ నిర్మాణం చేపట్టాలని నిరసన

ప్రజాశక్తి-ఉదయగిరి : కొండకింద గ్రామాల ప్రజలకు ఘాట్ రోడ్డు నిర్మాణం కలగానే మిగిలిపోతుందని బండగానీపల్లి ఎంపిటిసి కాకు విజయ మండల సర్వసభ సమావేశం మందిరంలో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రారంభమైన మండల సర్వసభ్య సమావేశంలో అటవీ శాఖ రెవెన్యూ శాఖ ఆర్ అండ్ బి శాఖ అధికారులు పాల్గొని నివేదికలో ఘాట్‌రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంలో అధికారుల మధ్య సమన్వయ లోపంతో రెవెన్యూ అధికారులు భూమిని ఇచ్చినట్టు తెలపగా అటవీశాఖ సేకరించిందని అటవీ శాఖ సిబ్బంది నివేదికను పూర్తయినట్లు తెలిపారు. కానీ ఆర్ అండ్ బి అధికారులకు సంబంధించిన నివేదిక రాలేదని రోడ్డు నిర్మాణ పనులు చేపట్టలేక పోతున్నామని సభ ముందు తెలపగా ఇన్నాళ్ల చేసిన ధర్నాలు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు వ్యర్థమైనట్లేనని ఎంపిటిసి ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన ఎంపిడిఒ సంబంధిత నివేదికలను అధికారుల నుండి తీసుకొని అందజేస్తామని చెప్పడంతో బైఠాయించిన ఎంపిటిసి నిరసనలను ఉపసంహరించుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి మూలే పద్మజా వినయ్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు గుండుపల్లి మాలకొండయ్య, మట్ల శాంతి, ఎంపిడిఒ శ్రీనివాసులు, శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.



బైఠాయించిన ఎంపిటిసి విజయ

అధికారులపై ఎంపిపి ఆగ్రహం..



ప్రజాశక్తి-ఉదయగిరి : పలు శాఖల అధికారుల నివేదికల నిర్లక్ష్యం, సమావేశాలకు హాజరు కానీ వారి పనితీరుపై ఎంపిపి మూలే పద్మజా వినయ్ రెడ్డి ఎంపిడిఒకు షోకాజ్ నోటీసులు జారీ చేసి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంగళవారం స్త్రీశక్తి భవనంలో మండల అధ్యక్షులు మూలే పద్మజా వినయ్ రెడ్డి అధ్యక్షతన వహించిన మండల సర్వసభ సమావేశంను ఎంపిడిఒ బి.శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభమైన ప్రస్తుతం జరిగిన మండల అభివృద్ధి కార్యక్రమాలపై శాఖల వారీగా నివేదికలను వివరిస్తున్న అధికారులపై మండల ఉపాధ్యక్షులు గుండుపల్లి మాలకొండయ్య బండకానపల్లి ఎంపిటిసి వారి పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గండిపాలెం గ్రామంలో ఆర్ఒ ప్లాంట్ శాంక్షన్ అయిందని ప్రభుత్వ స్థలం చూపేందుకు నిర్లక్ష్యంతో ప్రజలకు మీరు అందియలేకపోతున్నామని ఉపాధ్యక్షులు మండిపడ్డారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గుండుపల్లి మాల కొండయ్య చౌదరి, మట్ల శాంతి, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : మహిళలు పొదుపు సంఘాల ద్వారా ఆర్థికంగా కుటుంబాన్ని జీవించేందుకు మహిళలకు నాటుకోళ్లను అందజేయడం జరిగిందని ఎపిఎం శారా స్రవంతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెనుకబడిన ఉదయగిరి ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు అనేక రకాలుగా రుణాలను కల్పించిందన్నారు. వాటితోపాటు నాటుకోళ్లను కూడా అందజేసిందన్నారు. ఈ అవకాశాన్ని మండల మహిళలు సద్వినియోగం చేసుకొని కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచు కోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మూలే పద్మజావినయ్ రెడ్డి, ఎంపిడిఒ శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షులు గుండుపల్లి మాలకొండయ్య చౌదరి, మట్ల శాంతి, పట్టణ సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం ఎంపిటిసి పెద్ద మస్తానీ ఎస్దాని, వెలుగు సిసిలు పాల్గొన్నారు.



నాటుకోళ్లు అందజేస్తున్న ఎపిఎం

'వన్ మంత్ - వన్ విలేజ్ ఫర్ విజిట్'



ప్రజాశక్తి-అల్లూరు : మండలం ఇందుపూరు గ్రామంలో "వన్ మంత్ - వన్ విలేజ్ ఫర్ విజిట్" కార్యక్రమాన్ని తహశీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామంలో ఉన్న రెవెన్యూ, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల నుంచి పెద్దఎత్తున దరఖాస్తులను స్వీకరించి, వాటిని పరిశీలించి పరిష్కరించే చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ లక్ష్మినారాయణ తెలిపారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, యంత్రాంగాన్ని ప్రజల ముంగిటకు తీసుకువెళ్లి సమస్యలకు పరిష్కారం అందించాలనే లక్ష్యంతో ఈ నూతన కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఎంపిడిఒ రజనీకాంత్ మాటాడుతూ వన్ మంత్ - వన్ విలేజ్ ఫర్ విజిట్ ద్వారా గ్రామస్థుల సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ...

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనమివ్వాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

ఒక సంవత్సరంలో 200 రోజులు పని దినాలు చూపిస్తూ కనీస వేతనం రూ.600 వ్యవసాయ కార్మికులకు అందజేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం బుచ్చిరెడ్డి పాలెం ఎంపిడిఒ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం పేరును రద్దు చేయకుండా కొనసాగించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005 లో పనిలేని వ్యవసాయ కార్మికులకు పనిని కల్పించేందుకు ఆందోళనలకు దిగి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. అప్పట్లో వ్యవసాయ కార్మికులకు ఒక సంవత్సరంలో వందరోజుల పనిని చూపిస్తూ సగటున ఒక కార్మికుడికి రూ.100 ఇవ్వడం జరిగేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టం లేకుండా చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టాన్ని ఇలాగే కొనసాగిస్తూ నిధులు కేటాయించి వ్యవసాయ కార్మికులకు పని కల్పిస్తూ ప్రతిఒక్కరికీ జాబ్ కార్డులు ఇవ్వాలని ఆయన వ్యవసాయ కార్మిక సంఘం తరఫున డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల ప్రాంతీయ కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు, టౌన్ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తంబి రమణయ్య, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి గరికపాటి సురేష్, ఆవాజ్ మండల కార్యదర్శి షేక్ జానీభాయ్, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సిఐటియు జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి

అఖిల భారత 18వ మహాసభల సందర్భంగా మంగళవారం కావలి పట్టణంలో ఏరియా ఆసుపత్రి వద్ద సిఐటియు అధ్యక్షుడు పసుపులేటి తిరుపాలు, మున్సిపల్ ఆఫీసు ఎదురుగా మునిసిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షుడు జలదంకి బాబు పతాకాలను అవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ అధ్యక్షుడు పసుపులేటి తిరుపాలు మాట్లాడుతూ అఖిలభారత సెంటర్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ 18వ మహాసభలు ఆంధ్ర రాష్ట్రంలో విశాఖపట్నంలో 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరగబోతున్నాయని ఈ మహాసభలు రాష్ట్రంలో మొదటిసారి జరగబోతున్నాయని, ఈ సభలకు కార్మికులు ఉద్యోగులు ప్రజలు సహకారాలను అందించి, జయప్రదం చేయాలని కోరారు. జనవరి 4వ తేదీన విశాఖపట్టణం నగరంలో జరుగు మహా కార్మిక ప్రదర్శనలో అన్ని రంగాల ప్రజలు ఉద్యోగులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సిఐటియు నాయకులు పి.పెంచలయ్య, వై.కృష్ణమోహన్, ఎం.పోలయ్య, ఓ.రమేష్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు వసుంధర దేవి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎల్.రాజ్యలక్ష్మి, పి.అనిత, ఆశా వర్కర్స్, మున్సిపల్ వర్కర్స్ సిఐటియు నాయకులు పాల్గొన్నారు.



మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి - కావలి

మాదకద్రవ్యాల నిరోధక సమాజ నిర్మాణం కోసం, కావలి పట్టణ జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో మంగళవారం కావలి వెంగళరావు నగర్‌లో ఉన్న బిసి బాలుర హాస్టల్లో పట్టణ జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారి బి.కె.చలపతిరావు మాట్లాడుతూ తమ వసతిగృహ విద్యార్థులకు జనవిజ్ఞాన వేదిక అవగాహన కల్పిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రధాన వక్తలుగా సి.శారద, న్యాయవాది, బెజవాడ అభిసాగర్, ఖాదర్ భాషా, ఎస్.రమణయ్య పాల్గొని మాట్లాడారు. రమణయ్య తన గంభీర స్వరంతో జనవిజ్ఞాన వేదిక ఉత్తేజకర పాటలను ఆలపించి, విద్యార్థులకు ఉత్సాహం విజ్ఞానం కలిగించారు. కార్యక్రమంలో లాయర్ అభిసాగర్, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, కోశాధికారి టీ.సుబ్బరాయశర్మ, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు పి.జానకిరామ్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు జి.కల్యాణి, జి.శివయ్య, జి.మురళీకృష్ణ, ఎం.వెంకటరమణయ్య, సభ్యులు ఎంవిఎస్ ప్రసాదరావు, పివిఎస్ సుధాకర్ రావు, ఎం.జమున, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రధాన వక్త సి.శారద

ప్రజాసమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రభుత్వ పథకాలు గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా సంబంధిత అధికారులు పనిచేయాలని తహశీల్దార్ పద్మజా కుమారి అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలంలోని నువ్వురుపాడు పంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్ కార్యక్రమాన్ని తహశీల్దార్ పద్మజాకుమారి గ్రామస్థాయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పద్మజ కుమారి మాట్లాడుతూ ఈ ... గ్రామస్తుల నుండి భూ సమస్యలు రెవెన్యూ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులపై వచ్చిన వెనుతులను అధికారుల స్వీకరించాలని తెలిపారు. ప్రతి అర్జీని ఒకనెల వ్యవధిలో నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ప్రభుత్వం పథకాల గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేయగా గ్రామస్తులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని జిల్లా కలెక్టర్ ఈ వినూత్న కార్యక్రమానికి స్వాగతించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రఫీఖాన్, డిప్యూటీ తహశీల్దార్ శాంతి స్వరూప్, మండల సర్వేయర్ వెంకటేశ్వర్లు, టిడిపి ...



మాట్లాడుతున్న తహశీల్దారు

సిఐ వేమారెడ్డి బదిలీ

ప్రజాశక్తి-సంగం : సంగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన వేమారెడ్డి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వి.శ్రీనివాసులు రెడ్డి నూతన సిఐగా సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సంతకం చేసి బాధ్యతలు చేపట్టారు. ఎస్ఐలు,కార్యాలయ సిబ్బంది నూతన సిఐకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సంగం ఎస్ఐ రాజేష్, ఎఎస్‌పేట ఎస్సై సైదులు పాల్గొన్నారు.

సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని పొంగూరులో నెస్లే వారి సౌజన్యంతో జిల్లా జాయింట్ కలెక్టర్, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు, తహశీల్దార్ చొరవతో వరద బాధితుల సహాయార్థం గ్రామంలోని 40మంది చేనేత కార్మికులకు 13రకాల వంట సామాగ్రిగల నిత్యావసర కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పొంగూరు ఉపసర్పంచ్ ఏలూరు.శివ, ఏలూరు.రమణయ్య, ఏలూరు. రామచంద్రయ్య, పూరిబిండి పెంచల రెడ్డి, డీలర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తంగేడుపల్లి. శ్రీనివాసులు, పొంగూరు డీలర్ శ్రీనివాసులు, మండల టిడిపి తెలుగుయువత ఉపాధ్యక్షులు గుమ్మా.రవీంద్ర రెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శాఖాపురం సురేష్, విఆర్ఒ డి.రాజశేఖర్, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

చర్మ సంబంధిత వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి-కోవూరు : గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో మంగళవారం ద్వితీయ సంవత్సరం బీటెక్ విద్యార్థినుల కోసం హెచ్‌పివి, చర్మ సంబంధిత వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రావణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినుల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. కిమ్స్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీదుర్గ హెచ్‌పివి, ఋతుస్రావ సమస్యలు, పిసిఒడికి సంబంధించిన అంశాలపై వివరించి, వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిష్కారాలను సూచించారు. కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ చర్మవ్యాధుల నిపుణురాలు డాక్టర్ ఎస్.కె. గులాబీ, కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు, కళాశాల ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ కన్వీనర్ డా. కె. విజయతో పాటు విభాగ సభ్యులు పాల్గొన్నారు.



విద్యాసామగ్రి అందజేత

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని హసనాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠశాల విద్యా సామాగ్రి అందజేత కార్యక్రమాన్ని, రాష్ట్ర పాఠశాల, సంక్షేమ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ అబ్బూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒక ఎన్ఆర్ఐ, పాఠశాల ఉపాధ్యాయ బృందం ...

మా స్థలం ముందు షాపు తీసేయండి..

విద్యార్థులు సమయాన్ని వృథా చేయొద్దు..



ఆంగ్ల అధ్యాపకుడు మూర్తి మృతి

